# తపస్వి - క్రీడా/ సినిమా

తెలుగు దినపత్రిక

సంచిక : 01 | సంచిక : 214 | క్రీడా ఉత్సాహం.. సినిమా కాంతి.. ప్రతి రోజూ మీతోనే! | 2026 ఆగస్టు 30, ఆదివారం

## కబడ్డీకి కేరాఫ్ అడ్రస్‌గా 'పాయ్' విలేజ్




దేశవ్యాప్తంగా జరుగుతున్న క్రీడా విప్లవానికి హరియాణాలోని 'పాయ్' గ్రామం ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. 5,000-6,000 కటుంబాలు నివసిస్తున్న ఈ ఊరు కబడ్డీ క్రీడకు ఒక ప్రధాన కేంద్రంగా రూపాంతరం చెందింది. పాయ్ గ్రామంలో కబడ్డీ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు. ఇదోక స్థానిక సంస్కృతి, సంప్రదాయాలలో అంతర్భాగం. అలాగే యువత ఆశయాలకు పునాది. ఊర్లోని ప్రతి మూడు-నాలుగు కటుంబాలలో కనీసం ఒకరైనా జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కబడ్డీ క్రీడాకారుడిగా ఎదిగారు. అలాగే కబడ్డీలో రాణించి స్పోర్ట్స్ కోటా కింద పాయ్ గ్రామానికి చెందిన 250 మందికి పైగా క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందించారు.

### ట్రైనింగ్ తీసకుంటున్న 1000 మంది



40వేలు జనాభా ఉన్న పాయ్ గ్రామంలో కబడ్డీ ప్రస్థానం 1980లో మొదలైంది. అప్పట్లో కోచ్‌లు రాజ్‌వీర్, పాలా రామ్ గ్రామ యువతను కబడ్డీ క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకున్నారు. సంప్రదాయ మట్టి మైదానాల్లో (అఖాడాల్లో) శిక్షణ అందించారు. వారి అంకితభావం ఫలితంగానే పాయ్ యువత నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాణిస్తున్నారు. ప్రస్తుత ఈ గ్రామంలో నాలుగు ప్రధాన కబడ్డీ శిక్షణా కేంద్రాలు (అకాడమీలు) ఉన్నాయి. అందులో రెండు పురుషులు, రెండు బాలికలకు సంబంధించినవి. ఈ అకాడమీల ఉదయం రెండు గంటలు, సాయంత్రం మూడు గంటల పాటు కఠినమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాయి. ఈ అకాడమీల్లో 800-1,000 మంది క్రీడాకారులు, క్రీడాకారిణిలు తమ నైపుణ్యాలను, శారీరక దృఢత్వాన్ని మెరుగుపరుచుకుంటున్నారు.

## ఇంగ్లండ్‌కు 'బారాముల్లా ఎక్స్‌ప్రెస్'..




భారత యువ పేసర్ అకిబ్ నబీ దేశవాళీ క్రికెట్‌కు దూరమవ్వనున్నాడు. దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ సెంట్రల్‌లో అతడు కీలకమైన సెమీస్‌కు ముందే జట్టును వీడనున్నాడు. దాంతో, నార్త్ జోన్ సెలెక్టర్లు అతడి స్థానంలో ఇటీవలే అంతర్జాతీయ అరంగేట్రం చేసిన గుర్నూర్ బ్రార్ ను ఎంపిక చేశారు. ఇంగ్లండ్, జింబాబ్వే పర్యటనలో ఆకట్టుకున్న బ్రార్ సౌత్ జోన్‌తో సెమీఫైనల్లో ఆడనున్నాడు. ఆదివారం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సెమీస్ జరుగనుంది.

## మారథాన్ రన్నర్‌కు 'నాడా' నోటీసు..




ఆసియా క్రీడలకు ముందే భారత్‌కు బిగ్ షాక్. చిసిట్టీ రెజ్లర్ ముకుల్ దహియా నిషేధానికి గురవ్వగా.. అథ్లెటిక్స్ బృందంలోని అభిషేక్ పాల్ సైతం ఈ మెగా టోర్నీలో పాల్గొనడంపై సందేహాలు నెలకొన్నాయి. జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ అతడికి నోటీసులు జారీ చేయడమే అందుకు కారణం. అభిషేక్ రక్త నమూనాల్లో నిషేధిత పదార్థం ఉండడంతో ఆగ్రహించిన నాడా 'ఎందుకిలా జరిగింది' చెప్పాలంటూ అథ్లెట్‌ను వివరణ కోరింది.

## నీరజ్ చోప్రా మడిమకు గాయం..




జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు గాయమైంది. కాలి మడిమ వద్ద గాయమైనట్లు అతను వెల్లడించారు. దీంతో వచ్చే నెలలో జరిగనున్న ఆసియా క్రీడలకు నీరజ్ దూరం కానున్నారు. రెండు సార్లు ఒలింపిక్ మెడల్ గెలిచిన నీరజ్ .. ఈసారి ఆసియా క్రీడలకు లేకపోవడం భారత బృందానికి నిరాశే అవుతుంది. తన గాయం నుంచి నీరజ్... సోషల్ మీడియాలో పోస్టు చేసాడు. లోసానే డైమండ్ లీగ్ తర్వాత ప్రాక్టీస్ సమయంలో మడిమకు లింగమెంట్ టీయర్ అయినట్లు అతను వెల్లడు. చాన్నాళ్ళ తర్వాత మళ్లీ మెరుగైన పద్ధతిలో వచ్చినట్లు భావించానని, లోసానేలో సీజన్ బెస్ట్ త్రో వేయాలని భావించినా. అయితే ట్రైనింగ్ సమయంలో మడిమ గాయమైందని, డాక్టర్స్, తన టీమ్‌తో చర్చించిన తర్వాత ఇక ఈ సీజన్ నుంచి తప్పుకోవాలని డిసైడ్ అయినట్లు చెప్పాడు.

## వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'



విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న సినిమా కావడంతో వెంకీ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ముందుగా అనుకున్న సమయానికి విడుదల కావాల్సిన ఈ చిత్రం కొన్ని అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుత మేకర్స్ సినిమాను అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

## నటుడు ఇమ్రాన్ హష్మీకి స్వైన్ ఫ్లూ.. అభిమానులకు క్షమాపణలు!



బాలీవుడ్ ప్రముఖ నటుడు ఇమ్రాన్ హష్మీ స్వైన్ ఫ్లూ బారిన పడ్డారు. ఇటీవల రాంచీతో పాటు పలు ప్రాంతాల్లో పుత్రవరమైన పర్యటనలు ముగించుకుని ముంబైకి తిరిగి వచ్చిన ఆయన, కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్నారు. దీంతో వైద్య పరీక్షలు చేయించుకోగా, స్వైన్ ఫ్లూ పాజిటివ్ అని తేలిందని వైద్య వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం ఆయన వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటూ జాగ్రత్తలు పాటిస్తున్నారు.